**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## ధర్నా చేసిన పోలీసు అభ్యర్థులపై కేసు కొట్టివేత

**హైదరాబాద్, జూలై 8:**
గత ప్రభుత్వం హయాంలో నిర్వహించిన పోలీసు ఉద్యోగాల భర్తీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ధర్నాచేసిన పలువురు అభ్యర్థులకు హైకోర్టులో ఊరట లభించింది. ఆ ధర్నాలో పాల్గొన్న ఎనిమిది మంది నిరుద్యోగులపై పెట్టిన కేసును కొట్టివేస్తూ జస్టిస్ కే లక్ష్మణ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు పిటిషనర్‌లకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది. అప్పులు వసూలు చేసి పెట్టే బాధ్యత పోలీసులది కాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇచ్చిన రుణాలను వసూలు చేసుకోవడానికి సంబంధిత సివిల్ కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుందని పేర్కొంది. రుణాలు వసూలు చేసిపెట్టాలంటూ పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరిగినా లాభం లేదని తెలిపింది. అప్పుతీసుకున్నవాడు మోసం చేశాడని, అతనిపై కేసు పెట్టాలని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదని పేర్కొంటూ ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.


సంపుటి : 1 | సంచిక : 332 | బుధవారం 09-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.




# దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్

**ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలి :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**నిన్న రైతు భరోసా, 12 నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు**

**ఆ తర్వాత రాజీవ్ వికాసం**


**తెలంగాణ రైజింగ్, దేశంలోని అన్ని రాష్ట్రాలు వచ్చి చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం**

**రాష్ట్రంలో ప్రతి కుటుంబం క్షేమంగా, సంతోషంగా ఉండేలా లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో సంక్షేమ పథకాలు**

**తొవ్వ,కేసముద్రం, జూలై 08:**
దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.కేసముద్రం మున్సిపాలిటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలన - ప్రగతి బాట భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులు దనసరి సీతక్క, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ప్రభుత్వ విప్ రామ్ చందర్ నాయక్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఏ ఆర్ నాగరాజు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు మహబూబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నిన్న రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఈనెల 12 నుంచి డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ ఒక ఉత్సవంలా నిర్వహిస్తామని ,ఆ తర్వాత నిరుద్యోగ యువత కోసం 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ఉత్సవంలా చేపడుతామన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వెన్నంటే ఉండి కీలకమైన సలహాలిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వేం నరేందర్ రెడ్డి ఎంతో కృషి ఉందని కొనియాడారు.ఈ దేశంలో అందరి గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, చేయి గుర్తును, ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం క్షేమంగా సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో లెక్క లేనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ 18 గంటల పాటు రాష్ట్ర సంక్షేమం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. రూపాయి రూపాయి పోగుచేసి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా 90 లక్షల పైగా కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం అందుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ దేశంలోనే తెలంగాణ మోడల్ గా ఉండాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వెళ్లేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. పంటలు పండించే రైతులకు రైతు భరోసా, బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని సాగు చేస్తున్న రైతులకు రైతు రుణమాఫీ, పిల్లలు చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఇంకా బాగా చదువుకుంటాం అనుకునే వారి కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం, ఇంట్లో పెద్దలు ఉంటే చేయూత పథకం కింద పెన్షన్, ఇంటిల్లిపాది తినేందుకు సన్న బియ్యం, వంట చేసుకోవడానికి 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం, పనిచేసే శక్తి ఉంటే ఉపాధి హామీ పథకం కింద పని, చదువుకొని ప్రతిభ ఉంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, ప్రభుత్వ ఉద్యోగాలు దక్కని వారికోసం రాజీవ్ యువ వికాసం పేరిట 8000 కోట్లతో స్వయం ఉపాధి పథకం, మహిళలు ప్రయాణించేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు ఇలా పుట్టిన బిడ్డనుంచి వృద్ధుడి వరకు ఏదో ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని ఏ ఒక్కరిని వదలకుండా ప్రజా ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని పేర్కొన్నారు.

**మహానుభావుడు ఎన్టీఆర్**

**సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి..**




మహానుభావుడు నందమూరి తారక రామారావు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజల 12 ఏళ్ల కల మున్సిపాలిటీ నెరవేరిందని, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఒక చరిత్ర కలదని తెలంగాణలోని నెంబర్ వన్ వ్యవసాయ మార్కెట్ అని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మునిసిపాలిటీకి సుమారు రూ .300 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కొరకు పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఆర్టిఏ నెంబర్ రావుల మురళి ,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, బండారు వెంకన్న, సురేందర్, వివిధ శాఖల అధికారులు ,మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా ,మండల బాధ్యులు , పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకం

**డాలర్‌ను బలహీన పరిచేందుకు బ్రిక్స్ యత్నం**

**అందుకే అదనపు సుంకం**

**భారత్‌కు మినహాయింపు ఉండదు: ట్రంప్**



వాషింగ్టన్, జూలై 8: బ్రిక్స్ సభ్యదేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు విరుచుకుపడ్డారు. మంగళవారం వైట్‌హౌస్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పలు నిర్ణయాలను వెల్లడించారు. డాలర్‌ను బలహీన పరిచేందుకు బ్రిక్స్ ప్రయత్నిస్తోందని, దానికి ప్రతిగా ఆ దేశాలపై 10% అదనపు దిగుమతి సుంకం విధిస్తానని పునరుద్ఘాటించారు. ఇందులో భారత్ కూడా ఉంటుందని, ఎవరికీ మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. "అమెరికా డాలర్ రారాజు. అది అలాగే కొనసాగుతుంది. దాన్ని సవాలు చేయాలనుకున్న వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "అసలు బ్రిక్స్ అనేది ఏర్పాటైందే అమెరికాకు నష్టం కలిగించడానికి..! డాలర్‌ను క్షీణింపజేయడానికి..! అయితే.. బ్రిక్స్ దేశాలు అమెరికాకు నిజమైన ప్రమాదం కాదని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.



# జహీరాబాద్ స్మార్ట్ సిటీకి డబ్బులివ్వండి

- కేంద్రం ఆమోదించిన 596 కోట్లు విడుదల చేయండి
- వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక చేయూత
- కేంద్ర మంత్రులు గోయల్, నడ్డాలకు సీఎం వినతి

**న్యూఢిల్లీ, జూలై 8 :**
జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ స్మార్ట్ సిటీ అభివృద్ధికోసం జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) ఆమోదించిన రూ.596.61 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేకమైన రక్షణ, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేసిందని, హైదరాబాద్ బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌ను ఏరో డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని, కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువుల మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో ఆయన్ను అధికారిక నివాసంలో కలిశారు. వర్షాకాలానికి సంబంధించి ఏప్రిల్-జూన్ మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడంతో సాగు పనులు జోరుగా సాగుతున్నాయని, యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు.

## ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు

**బ్రెజిల్‌లో ప్రధాని మోదీ**

**పాక్, చైనాలకు పరోక్షంగా చురకలు**

**బ్రెజిల్ అత్యున్నతపౌర పురస్కారం ప్రదానం**



**బ్రెజిలియా, జూలై 8 :**
ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించే వారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో కలిసి మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వరాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.

## మేం ప్రశ్నించాకే కల్వకుర్తి నీటి విడుదల

**హైదరాబాద్, జూలై 8:**
సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తా మంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తమపార్టీ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలికలేదని, ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్‌చేసి నీళ్లు విడుదల చేయడం బీఆర్ఎస్, కేసీఆర్ విజయమని మంగళవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కల్వకుర్తిలా గానే.. కాళేశ్వరం మోటార్లు ఆన్‌చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని డిమాండ్ చేశారు. కాగా.. ఉపాధిహామీ ఏపీవోలకు మూడునెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయమని, మరోవైపు పారిశుధ్య కార్మికుల కూ వేతనాలు రాక గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని హరీశ్‌రావు పే ర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఏపీవోలు, పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో సెమీ కండక్టర్ల ఉత్పత్తి కేంద్రం

**పంజాగుట్ట, జూలై 8 :**
తెలంగాణలో త్వరలోనే సెమీ కండక్టర్ల తయారీ కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు సదరన్ సిలికాన్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్లు తైయేబ్ తాహిర్ అలీ, హర్ష మాలో తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిధరి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్ అంజిరెడ్డితో కలిసి వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ పరికరాల్లో విస్తృతంగా ఉపయోగించే సెమీ కండక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని వారన్నారు.

# మంచాల మండలం లింగంపల్లిలో ఘనంగా వైఎస్సార్ జయంతి కార్యక్రమం

**ప్రజాసంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడిన కాంగ్రెస్ నాయకులు**



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం,జూలై 08:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు అనిరెడ్డి జంగారెడ్డి బూరుగు లింగంల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, వ్యవసాయ సంక్షోభాన్ని తన మార్క్ తో పారద్రోలి రైతును రాజు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్, ఉచిత విద్యుత్, సబ్సిడీపై రుణాలు, ఆరోగ్యశ్రీ,, రుణమాఫీ తదితర పథకాలతో పాటు అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారని నాయకులు అన్నారు. అనంతరం వృద్ధులకు పేదలకు పండ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి బైరిక రమాకాంత్ రెడ్డి పెర్క మూర్తి ఎడమ నరేందర్ రెడ్డి జెనిగే వెంకటేష్ యాదవ్ మార సురేష్ బూరుగు ఐలేష్ అవుతాపురం శ్రీరాములు బత్తుల ఎల్లారెడ్డి అమ్మనబోలు భరత్ రెడ్డి పాండల శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డి పంతంగి కృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దుల కుమార్ పెర్క శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి సేవాదల్ మండల కార్యదర్శి రాచకొండ సురేష్ బూర రమేష్ ప్రభాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి గోపాల్ వినోద్ భూపాల్ నర్సింహా శేఖర్ రెడ్డి నరేందర్ రెడ్డి ఒగ్గు రవి పెర్క కృష్ణ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**తెల్ల మచ్చలా మొద్దు భారిపోయాయి పరీక్ష చేయించుకో,**

**అశ్రద్ధ చేయొద్దు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లని కలవాలి - తెలంగాణ రాష్ట్ర కుష్టు వ్యాధి జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు,**





**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 8,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ రూపాయి ఖర్చు లేకుండా వైద్య సదుపాయాలు ప్రభుత్వ దవఖానాల్లో కల్పిస్తుందని లెప్రసీ వ్యాధి జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బలపాల ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ విజయ్ తో కలిసి ఆయన వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. తెల్ల మచ్చల మొద్దు వారి పోయాయా అయితే లెప్రసీ కావచ్చు వెంటనే ప్రభుత్వ దావకానికి వచ్చి ట్రీట్మెంట్ పొందండి సకాలంలో పూర్తిగా మాయమైపోతాయి నయమైపోతుంది అధైర్య ఈ పడకండి అని పేషెంట్లకు చెప్పాలని వైద్య సిబ్బందికి సూచించారు. కుష్టు వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దటమే తమ ముందున్న లక్ష్యమని ఆ లక్ష్యాన్ని చేదించాలంటే వైద్య సిబ్బంది అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉన్న ఏఎన్ఎం ఆశాలు స్థానిక ప్రథమ చికిత్స చేసే గ్రామీణ వైద్యులను కలిసి తెల్లమచ్చలు మొద్దు బారిపోయినట్టుగా ఉన్నవారు మీ దగ్గరకు వచ్చారా అని వారిని అడిగి వారి వివరాలు తెలుసుకొని నేరుగా పేషంటు ఇంటికి వెళ్లి వారికి ధైర్యం చెప్పి ఏమి కాదు మేము ఉన్నాము రండి మన దగ్గర తక్కువ అయితది, ఒక పైసా కూడా ఖర్చు కాదు అని రోగిని సంతృప్తి పరచే విధంగా మాట్లాడి వారికి వైద్యం చేయించే బాధ్యత గ్రామాల్లో ఉన్న ఏఎన్ఎం ఆశాలు మీదనే ఎక్కువ భరోసా బాధ్యత ఉంటుందని ఆయన అన్నారు. కుష్టు వ్యాధి ని ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యం చేసుకుంటే వెంటనే తగ్గిపోతుందని ఆయన అన్నారు. కురవి, బలపాల వైద్యశాలలో లెప్రసీ పేషెంట్లు ఎంతమంద ఉన్నారు అని కురవి వైద్యురాలు డాక్టర్ విరాజిత, బలపల పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్రవంతిని అడిగి తెలుసుకున్నారు, జిల్లా కుష్టు వధి నిర్మూలన డాక్టర్ 2027 వ సంవత్సరం నాటికి జిల్లాలో కుష్టు వ్యాధి అనే మాట రాకుండా నిర్మూలన చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరాజిత. డాక్టర్ స్రవంతి. డాక్టర్ యశస్విని. రాష్ట్ర కుష్టు నిర్మూలన బృందం సభ్యులు సకలా రెడ్డి. వెంకటేశ్వర చారి. శ్రీనివాసరెడ్డి. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య. వరు కరణ్ రెడ్డి. సిహెచ్ఓ భద్రమ్మ. హెచ్ ఓ గౌసుద్దీన్. పిహెచ్ఎన్ శోభ. హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్. స్టాఫ్ నర్స్ అనురాధ. సుహాసిని, రాజకుమారి. ఏఎన్ఎం నసీమా బేగం. జ్యోతి. కుమారి. లక్ష్మి. ఉమా. స్వరూప. ఆశాలు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి సహాయ కార్యదర్శిగా ఎన్నిక

**పార్టీ బలోపేతానకి కృషి చేస్తా, - రైతాంగం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా,**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,**



**తొవ్వ న్యూస ప్రతినిధి, కురవి జులై 8,**
మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు నల్లు అమృత రెడ్డి కుమారుడు నల్లు సుధాకర్ రెడ్డి వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి సిపిఐ పార్టీకి విస్తృత సేవలు అందిస్తున్నారు. ఈనెల 5 , 6 తారీకుల్లో కురవి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించారు. అన్నీ తానై సమర్థవంతంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన డెలిగేట్లకు సౌకర్యాలు కల్పిస్తూ చక్కటి రుచికరమైన భోజనాలు ఏర్పాటుచేసి రాష్ట్ర నాయకులతోటి శభాష్ సుధాకర్ అని అనిపించుకున్న మహా ఘనడు అని మండల నాయకులు అంటున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎలాంటి రాజీ లేకుండా నిరంతరం తాపాత్రయ పడుతూ ఉంటారని తన సహచరులు తెలుపుతుంటారు. బిబిమంగళవారం తొవ్వ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం రైతాంగ తో నిండిపోయింది వారికి సాధ్యమైనంత వరకు ఆత్మ చైర్మన్ గా సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతన్న కుటుంబంలో పుట్టి పెరిగిన నాకు రైతుల సమస్యలు దగ్గరుండి చూసినవాడిని కాబట్టి వారి సమస్యలను తీర్చేందుకు నిరంతర కృషి చేస్తానని ఆయన అన్నారు. మూడవసారిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు అని అడగ్గా బాధ్యత మరింత పెరిగింది మూడవసారి ఎన్నిక కావటం సంతోషమే అయినా బాధ్యతా భారం మోయాలంటే భయమేస్తుంది వనరులు సమకూర్చుకోవాలి కార్యకర్తలను కాపాడుకోవాలి అని ఆయన అన్నారు. నిత్యం ప్రజలతో కలుస్తూ రైతుల సమస్యలను తెలుసుకొని వారికి కావలసిన విధంగా ప్రభుత్వం నుంచి వచ్చే ఏ సంక్షేమ పథకమైన పేద రైతులకు అందేటట్లు చూస్తానని తెలిపారు. మండలంలో నిర్వహించిన జిల్లా మహాసభలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు అని తెలిపారు. మూడవసారి జిల్లా సహాయ కార్యదర్శిగా నన్ను ఎన్నిక చేసినా రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి పేరుపేరునా ధన్యవాదములు అని తెలిపారు. కురవి మండల నాయకత్వం నెల్లూరి నాగేశ్వరరావు. కరణం రాజన్న. తురక రమేష్. బుడమ వెంకన్న. కన్నె వెంకన్న. దూదికట్ల సారయ్య. బుర్ర సమ్మయ్య. మండల కార్యకర్తలు గ్రామ కార్యకర్తలు జిల్లా మహాసభలకు సహకరించినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**తొవ్వ, గార్ల జూలై 08**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గార్ల రైల్వే స్టేషన్ సమీపంలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకట రామయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్నదాతలకు ఉచిత కరెంటు ఇచ్చి ఆదుకున్న గొప్ప నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల బ్రతుకుల్లో ఆశాజ్యోతి 104 పెట్టి పేద ప్రజలందరూ ఆరోగ్యాలను కాపాడిన దేవుడు వైఎస్ఆరని వారు కొనియాడారు. ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డీకొండ రాము, బానోత్ హతీరం నాయక్,ఎర్రగడ్డ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బదవత్ రవి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళావతి, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాషా, మలోత్ సర్వేస్ నాయక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు సోమయ్యవిద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం అభినందనీయం

**మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్**

**మాజీ సర్పంచ్ అనిల్ యాదవ్**

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 08** విశ్రాంత ఉపాధ్యాయులు సోమయ్య విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ అందజేయడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఏ రామ్ దాస్, స్థానిక మాజీ సర్పంచ్ కొమ్ము అనిల్ యాదవ్ లు అన్నారు. మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు డి సోమయ్య అదే గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీహెచ్ఎస్ మునిగిలవీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్నతో కలిసి ఎంఈఓ పాల్గొని మాట్లాడారు రిటైర్డ్ టీచర్ సోమయ్య పుట్టినరోజును పురస్కరించుకొని తన సొంత గ్రామం పై మమకారం చూపుతూ విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్కులను అందజేయడం ఆదర్శప్రాయమని అన్నారు విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం జే రాజు ,ఈ మధుబాబు, కే జనార్ధన్, పి శిరీష, కే చందన్, మైస శ్రీనివాస్, వెంకట్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్య తండాలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు



**తొవ్వ,నెల్లికుదురు,జులై 8.**
ప్రతీ ఏడాది ఆనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా ఆషాడమాసంలో జరుపుకునే సీత్లా పండుగను మంగళవారం మండలంలోని బంజారా గ్రామపంచాయతీ శివారులోని నంద్య తండాలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు.దేవతలు కరుణించాలని,విరివిగా వర్షాలు కురవాలని, పాడి పంటలతో గ్రామాలు చల్లగా ఉండాలని కుల దేవతలను వేడుకుంటూ గిరిజనులు సీత్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగామహిళలు ప్రత్యేక పూజలు, వంటకాలు తయారు చేసి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తండా పొలిమేరలో ఉన్న మేరమా యాడి,సీత్లా ,తుల్జా, ద్వాల్ అంగాల్, అంబా భవాని దేవతలకు నైవేద్యం సమర్పించారు.మహిళలు బియ్యం ,బెల్లంతో తయారు చేసిన పాయసం,జొన్న గుగ్గిళ్ళు వండి బోనాలతో నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ ప్రదర్శనగా వెళ్లి సమర్పించారు.పోతురాజు దేవుడి వద్ద మేకలు, కోళ్లను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. వంటకాలను పశువులపై చల్లి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, స్థానికులు అనారోగ్య బారిన పడకుండా కాపాడమని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తండావాసులు బానోత్ వీరన్న, బానోతు లాల్య, బానోత్ వీరభద్రు, భానోత్ పంతుల్య, బానోత్ కిషన్, బానోత్ గోరియ,భానోత్ నరసింహమ, బానోత్ మంగీలాల్, భానోత్ ఉపేందర్, భానోత్ వెంకన్న, హచ్య,గుగులోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హఠావో బంజారా బచావో


**-సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్**



**బయ్యారం, తోవ్వ,జులై 8.**
కాంగ్రెస్ను గద్దె దించితేనే బంజారాల బతుకులు మారతాయని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ అన్నారు.మంత్రివర్గంలో లంబాడాలకు స్థానం కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ మంగళవారం కాంగ్రెస్,రేవంత్ హఠావో.. బంజారా బచావో అనే నినాదాన్ని ఇచ్చి మాట్లాడారు.బంజారా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లంబాడాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని,తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు .ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్ పార్టీ కీ ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం బంజారాలకు అన్యాయం చేసిన విషయాన్ని సంజీవ్ నాయక్ గుర్తు చేశారు.గోర్ బోలి ని ఐదోవ 5 షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల,పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సేవాలాల్ సేన సంఘ గొప్ప విజయాలన్నారు.60 నియోజకవర్గాలలో ఓట్ల ద్వారా గెలుపు ఓటములు ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం ఒక్క మంత్రి పదవి కూడా కపోవడం దారుణం అన్నారు.జీఓ నెంబర్ 3 స్థానంలో మారో జీఓ తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు,నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ సంజీవ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘన నివాళులు

## -భూక్యా ప్రవీణ్ నాయక్



**బయ్యారం,తోవ్వ,జులై 8.**

ప్రజల నేత,తెలుగు ప్రజల గుండె చప్పుడు, దివంగత ముఖ?్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. 2004లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తన తొలి సంతకం ఈ ఉచిత కరెంట్ ఫైల్ మీదే పెట్టారు. ప్రతిపక్షాల నుంచి ఎన్నో విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా రైతులకు ఉచిత కరెంట్ అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఒకప్పుడు ఉన్నత చదువులు చదువుకోవాలంటే లక్షల్లో ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఉండేది. 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ వెంటనే విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచనలో నుంచి వచ్చిన మరో మానసపుత్రిక జలయజ్ఞం. అన్నదాతల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తిగా పొలాలకు సాగునీటిని అందించాలనే సంకల్పంతో జలయజ్ఞం తీసుకొచ్చారు. రూ.2 రూపాయలకే నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందించారు. ఎన్నో పేద, మధ్యతరగతి కుటుంబాల కడుపు నింపారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి సొంతింటి కలనున నిజం చేయడానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను తీసుకొచ్చారు. అర్హులైన పేదవాళ్లను గుర్తించి ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు కట్టించి ఇచ్చారు. రైతు రుణమాఫీని తీసుకొచ్చిన ఘనత కూడా వైఎస్‌కు దక్కుతుంది. గతంలో పండిన పంటకు గిట్టుబాటు ధరలేక, పంటకు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరాక, బ్యాంకులకు వడ్డీలు, రుణాలు చెల్లించలే రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేది. అలాంటి సమయంలో ఆపద్భాందవుడిలా రుణమాఫీని ప్రవేశపెట్టారు. 108 వాహనాల గురించి పెద్దగా చెప్పనక్కర్లేదు. కుయ్, కుయ్ అంటూ వచ్చి ఆపదలో ఉన్నవారిని ఆస్పత్రులకు చేర్చడంలో 108ది కీలక పాత్ర. దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలకు ఈ వాహనాలను పరిచయం చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుంది. ఆరోగ్య శ్రీ పథకం పేరు చెప్పగానే కచ్చితంగా ఎవరికైనా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తు వస్తారు. స్వతహాగా డాక్టర్ అయిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం తీసుకొచ్చిన గొప్ప పథకం. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన ఎన్నో కుటుంబాలు ఇప్పటికీ వైఎస్సార్‌ను ఓ దేవుడిలా కొలుస్తున్నారని ప్రవీణ్ నాయక్ అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 8**

రామన్నపేట మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని మీరు వస్తే 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని రామన్నపేటలో 8 ఇండ్లు నిర్మాణానికి తుది దశలో ఉన్నాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి రామన్నపేటలో నిరుపేద ఇంట్లో సన్న బియ్యంతో అన్నం తిని వారికి ఇల్లు మంజూరు చేశారని ఆ ఇల్లు నిర్మాణ దశలో ఉన్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలలో నిరుపేదలకు మొదటి దశలో మంజూరయ్యాయని రెండవ దశలో మిగతా వారికి మంజూరు అవుతాయని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం నుండి పైలట్ ప్రాజెక్టుగా కొత్త రేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా,



ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ కరెంటు ఉచితం, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాల సెంటర్ నూతన చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**యాదాద్రి జిల్లా :వలిగొండ :తోవ్వ ప్రతినిధి: జులై 08**

వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామ పాల సెంటర్ నూతన చైర్మన్ గా బిఆర్ఎస్ అభ్యర్థి మల్లం కిష్టయ్య గౌడ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో నూతన చైర్మన్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మాజీ చైర్మన్లు బూడిద పాపయ్య, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, గట్టు పాపయ్య, మందుల కృష్ణ, మారబోయిన పరశురాములు, కడవేరి యాదగిరి, డైరెక్టర్లు గుండు లక్ష్మమ్మ, బూడిద రామచందర్, ఉపాధ్యక్షులు బూడిద స్వామి, పిట్టల కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, యూత్ అధ్యక్షులు మల్లం నరేష్, బిఆర్ఎస్ నాయకులు ఉక్కుర్తి యాదయ్య, బూడిద రాజ్ కుమార్, ఎడవెల్లి రవి, పరకాల దశరథ, బూడిద రాజు, బత్తెపు రవి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం - మీ చుట్టం

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భూభారతి చట్టం మీ చుట్టమని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఆనాటి పిసిసి అధ్యక్షులురేవంత్ రెడ్డి, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలోకి తొక్కుతామని భూభారతి చట్టాన్ని తీసుకొస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నూతన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఇదే మానుకోట నియోజకవర్గంలో ఉన్న నారాయణపురం, సీతానాగరం, పంతులు తండా లో భూ సమస్యలను నూతన భూభారతి చట్టంలో న్యాయం జరుగుతుందని ఈ సభాముఖంగా జిల్లా కలెక్టర్ కి ఆదేశాలిస్తున్నానని , ఈ నూతన భూభారతి చట్టంలో తప్పకుండా మూడు గ్రామాలకు సంబంధించిన భూ సమస్య పరిష్కరిస్తామన్నారు.




# బీజేపీ జిల్లా అధ్యక్షునీ జన్మదిన వేడుకలు



**బయ్యారం,తోవ్వ,జులై 8.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం బయ్యారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,మండల నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ఇల్లందు నియోజకవర్గంలోని బిజెపి పార్టీని గడపగడపకు తీసుకువెళ్లేందుకు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలతో ముందుకు వెళతామని తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్,కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,అడపు జై,నాద్దునూరి మంగమ్మ,మోకాళ్ళ విష్వేశ్వరరావు,వన్నం రామారావు ,డెరంగుల రాంబాబు,కనకయ్య, విశ్వనాదం,దాసరి క్రాంతి ,విజయ, జెర్రీపోతుల శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులకు గ్రాండ్ వెల్కమ్

## పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తోవ్వ, మహబూబాబాద్, జులై 08**

మహబూబాబాద్ నియోజకవర్గంలో 150 కోట్ల నిధులతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంకు స్థాపన చేయడం కోసం వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీతక్క కొండ సురేఖ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లను టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. మంగళవారం హెలీ ప్యాడ్ దిగిన మంత్రులుకు పుష్పగుచ్ఛం అందించి కండువా కప్పి సాధార స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు

# పాతబస్తీ సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్స్

**తొవ్వ : 8 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



వివరాల్లోకి వెళితే సిటీ సివిల్ కోర్టు, జడ్జి ఛాంబర్స్, జింఖానా క్లబ్, జడ్జి క్వార్టర్స్‌లో 4 ఆర్డీఎక్స్ బాంబులు, ఐఈడీలు పెట్టినట్లు మెయిల్స్ పంపిన గుర్తు తెలియని వ్యక్తి. కోర్టులో పేలుడు జరిగిన 23 నిమిషాల్లో జింఖానా క్లబ్ పేలిపోతుందంటూ మెయిల్. 4 చోట్ల తనిఖీలు చేస్తున్న పోలీసులు, బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్. ఇది ఆకతాయిలా పనా అని పోలీసులు ధర్యాప్తు చేపట్టారు.

# అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని మాధాపూర్

## ప్రాంతపు ఉప రాష్ట్ర పన్నుల అధికారి - ఎం. సుధ

**తొవ్వ : 8 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



ఫిర్యాదిధారునికి చెందిన ఒక కంపెనీకి జి.ఎస్.టి. రిజిస్ట్రేషన్ చేసి నెంబరును పొందడానికి గల ప్రక్రియను ప్రాసెస్ చేయడానికి ఫిర్యాదుధారుని నుండి రూ.8,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని మాధాపూర్ ప్రాంతపు ఉప రాష్ట్ర పన్నుల అధికారి - ఎం. సుధ. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) మరియు వెబ్ సైట్ ( %acb.telangana .gov.in ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును అనిఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలియజేసారు.

# మహిళలకు అండగా రాచకొండ షీ టీమ్స్

**తొవ్వ : 8 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



మహిళలకు అండగా రాచకొండ షీ టీమ్స్ ఉంటాయి అని సీపీ సుధీర్ బాబు అన్నారు. 15 రోజుల్లో 185 వేధింపుదారులను పట్టిన షీ టీమ్స్, 215 ఫిర్యాదుల్లో 9 క్రిమినల్ కేసులు నమోదు చేసింది. మెట్రో, బస్టాండ్లలో డెకాయ్ ఆపరేషన్లు, 82 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. వేధింపుదారులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు .వేధింపులకు గురైతే రాచకొండ వాట్సాప్ 8712662111కు ఫిర్యాదు చేయండి అని పోలీస్లు తెలిపారు.

# రామన్నపేట మండలంలో గుంతల మయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 08**
రామన్నపేట మండల వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారి నరక కూపాలుగా మారుతున్న రోడ్లను వెంటనే ఆర్%ఃబి అధికారులు పర్యవేక్షించి మరమ్మతులు చేయాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన మంగళవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత సంవత్సరం కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మనబోలు వేములకొండ రోడ్లలో బస్సులు పునరుద్ధరించాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. అన్ని ప్రధాన రూట్లలో రోడ్లు ధ్వంసం అయితే ఆర్ అండ్ బి అధికారులు నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు తప్ప కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయడానికి కూడా ముందుకు రావడంలేదని ఇప్పటికీ ఏ ఒక్క దగ్గర కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవని అన్నారు. రామన్నపేట నుండి అమ్మన బోలు రూటు మరియు కక్కిరేణి రుట్లలో రోడ్లు అద్వానంగా తయార య్యాయని ఆ రోడ్లను చూసి కనీసం గ్రామాల్లోకి బస్సులు కూడా రావడం లేదని వాపోయారు. వెంటనే అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి బస్సులు పునరుద్ధరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గొరిగెసోములు, బావండ్ల పల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,గాదె నరేందర్,ఎండి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని కిడ్నాప్ చేసిన గుర్తు తెలియని మహిళ



**తొవ్వ : 8 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**
శంషాబాద్ మున్సిపాలిటీలోని కల్లు కాంపౌండ్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది. కంత్రమోని లక్ష్మీమమ్మ తన ఇద్దరు పిల్లలతో కల్లు తాగుతుండగా.. గుర్తుతెలియని మహిళ లక్షిమమ్మ కూతురు కీర్తన(6)ను మాటలతో మభ్యపెట్టి కిడ్నాప్ చేసింది. తల్లి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితురాలి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఆకస్మికంగా కల్వల మోడల్ స్కూల్ తనిఖీ చేసిన డీఈవో



**తొవ్వ, కేసముద్రం, జూలై 08**:కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ లో మంగళవారం మధ్యాహ్నం డీఈఓ రవీందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మోడల్ స్కూల్ నుండిత్రిబుల్ ఐటీ కి ఆరుగురు విద్యార్థులు ఎంపికైన విషయంపై వర్షం వ్యక్తం చేశారు. బేస్ లైన్ టెస్ట్, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్స్పైర్ గురించి అనువనుగా పరిశీలించి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులను ఒకే తాటిపై తీసుకొచ్చి ఉపాధ్యాయుల సహకారంతో మంచి ఫలితాలను తీసుకొచ్చిన ప్రిన్సిపాల్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య ,నరసయ్య, కృష్ణ ,పార్థసారథి, రమేష్, శ్వేత ,ప్రవళిక, అరుణ భాయ్, సురేందర్, పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. సాంబశివరావు

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై 08:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ సాంబశివరావు ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే ఆరోగ్య మహిళా ప్రోగ్రామును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారంమహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్ష నిర్వహిస్తారనిమహిళలకుఎనిమిది రకాల వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం .డయాబెటిస్, రక్తపోటు, రక్తహీనత ఇతర సాధారణ పరీక్షలు, అలాగేఓరల్ సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ లు కూడా చేస్తారని మరియు థైరాయిడ్ టెస్ట్ లు చేయడం జరుగుతుందని సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి వాటికి తగిన విధంగా మందులు అందజేస్తారని ,మూత్రకోశ , పెల్విక్ ,నెలసరి సమస్యలపై పరీక్షలు మరియు వైద్యం అందజేస్తారని,ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోమహిళా డాక్టర్ ఉండడం వల్ల మహిళలకు ఎక్కువ వైద్య సేవలు అందుతాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అట్లాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని కోరారు




.వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే,ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే చేయాలని కోరారు.నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్,మాతా శిశు సంరక్షణ గురించి,వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారం ఇవ్వాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిడాక్టర్ జ్యోతి పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన డాక్టర్ సునీతకమ్యూనిటీహెల్త్ఆఫీసర్రాజయ్య నర్సింగ్ఆఫీసర్సచిన్నిహేమత సవితజిఫార్మసిస్ట్ శ్రీనివాస చారి హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి దేవిక డెమో అనిల్ కుమార్,ఎ‌ాగరాజుజిఏఎన్ఎంలు ,క నక లక్ష్మి ,మేరీ, జ్యోతి భార్గవివిజయా రాణి, రమ ఆశాలు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించిన కేజీబీవీ పాఠశాల

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసిల్దార్ నంగునూరి. రమేష్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,08:**
ప్రభుత్వ పాఠశాలలలో చదివే పిల్లలకు ధైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం తలపెట్టిన స్ఫూర్తి కార్యక్రమ సందర్భంగా నేడు ఖానాపురం మండలంలోని కేజీవీబీ పాఠశాలలో ఖానాపూర్ తహసిల్దార్ రమేష్ పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు.అదేవిధంగా చెడు అలవాట్లకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపినారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఇష్టంగా చదివి తమ గోల్స్ ని చేరుకోవాలని అదేవిధంగా మహనీయులను ఆదర్శంగా తీసుకొని తమ ఆశయాలను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. మేనక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి,ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం

**తెలంగాణ రాష్ట్రంలో నే ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా**

**ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేయూత**




**తొవ్వ,జులై 8.మునుగోడు :**
2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి, ప్రతిభ పురస్కారాల ప్రధానంమొదటి స్థానం సాధించిన వారికి 15000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 10000 రూపాయలు,తృతీయ స్థానం సాధించిన వారికి 7500 రూపాయలు నగదు బహుమతి..మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 189 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతి ని అందజేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి గారు,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. నగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలు అందజేసిన స్కూళ్లు మరియు విద్యార్థుల వివరాలు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 (%ూాా%) పాఠశాలలు 189 మంది విద్యార్థులు ్నమునుగోడు మండలం 8 పాఠశాలలు... 24 మంది విద్యార్థుల్నుచండూరు మండలం 7 పాఠశాలలు.. 21 మంది విద్యార్థులు ్నానాంపల్లి మండలం 5 పాఠశాలలు 16 మంది విద్యార్థులు ్నమర్రిగూడ మండలం 9 పాఠశాలలు 27 మంది విద్యార్థుల్నుగట్టుపల్ మండలం నాలుగు పాఠశాలలు 13 మంది విద్యార్థులు చౌటుప్పల్ 21 పాఠశాలలు 64 మంది విద్యార్థులు నారాయణపూర్ 8 పాఠశాలలు 24 మంది విద్యార్థులు

# స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించిన జడ్.పి.హెచ్.ఎస్ అశోక్ నగర్ పాఠశాల

## ముఖ్యఅతిథిగా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి మురళీధర్ రావు - ఎంఈఓ డి .శ్రీదేవి




**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూలై,08:**
ఖానాపూర్ మండలం లోని జడ్పీహెచ్ఎస్ అశోక్ నగర్ పాఠశాలలో పిటిఎం సమావేశంలో భాగంగా పూర్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ డి శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి మురళీధర్ రావు, ఎక్సైజ్ శాఖ నరేష్ రెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. వారి సందేశం ద్వారా పేరు ,సామాన్య వర్గాల ప్రజలకు, వారి బిడ్డలకు చదువు ప్రధాన ఆయుధమని క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నవారుగా ఎదుగుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారంగపాణి, సరస్వతి, రాజేందర్, బాలాజీ, కే రాజు, పి సురేందర్, కే ప్రభాకర్, నిర్మల దేవి, జి సుభద్ర, వెంకటలక్ష్మి, ఏ ఏకాంబరం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పడమటి గూడెంలో ద్విచక్ర వాహనంపై విస్తృత పర్యటన చేసిన ప్రభుత్వ విప్

## పరామర్శలు అభివృద్ధి పనులు చూసుకుంటూ గ్రామం కలదిరిగిన రాంచంద్రు నాయక్

**తొవ్వ, నర్సింహులపేట, జులై. 08**
నరసింహుల పేట మండలం పడమటీ గూడెం గ్రామంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ పరామర్శించారు. మంగళవారం గ్రామంలోని కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళుతూ ద్విచక్ర వాహనంపై కూర్చుని గ్రామం మొత్తం ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులను గుర్తిస్తూ చేయబోయే అభివృద్ధి పనుల పైన హామీ ఇస్తూ గ్రామ కార్యకర్తలను ప్రజలను కలిసి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పులి సోమయ్య గౌడ్ ఆరోగ్యం నిలకడ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధి పనుల పైన ప్రత్యేకంగా దృశ్య సాధిస్తారని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. బీసీ కాలనీకి అంతర్గత డ్రైనేజీ వేయడానికి సరిపోను నిధులు ఇస్తానని వారు పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దా అందుకు గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మూడు విడతలుగా పేద ప్రజలందరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదేనని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న వారికి నిబంధనల వారీగా కడితే ప్రతి సోమవారం డబ్బులు అకౌంట్ లో తమ చేస్తామని వారు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు సిద్ధం కావాలని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని శాంతియుతంగా ఉంటూ ఎన్నికలు నిర్వహించుకోవడంలో ముందుండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిఏసిఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి రాజశేఖర్



అలవాల శ్రీనివాస్ తోట సురేష్ చిర్ర సతీష్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ దసరా నాయక్ వెంకన్న గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య ప్రతాప్ రెడ్డి ఉపేందర్ సతీష్ రెడ్డి మహిపాల్ వెంకన్న కనకాచారి పాపిరెడ్డి విజయపాల్ రెడ్డి సోమిరెడ్డి లింగారెడ్డి మహబూబ్ బాషా కె రామకృష్ణ అనిల్ చెల్ల మధుకర్ రెడ్డి నాగరాజు సోమన్న రమేష్ మధు గౌడ్ రామన్న కమలాకర్ సందీప్ నవీన్ శ్యామ్ గౌడ్ మధు మల్లయ్య యాదవ్ లూకా అక్బర్ శ్రీను శ్రీనివాసరెడ్డి ప్రభాకర్ కొమురయ్య యాకయ్య అస్లాం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## వివాదాల్లో నయనతార
# డాక్యుమెంటరీ

అగ్ర నటి నయనతార డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్'కి విడుదలైన నాటినుంచి అడుగడుగునా అవాంతరాలే. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో ధనుష్ నిర్మించిన 'నానుమ్ రౌడీ దాన్' చిత్రంలోని నయనతార సన్నివేశాలను ఈ డాక్యుమెంటరీలో భాగం చేయడంతో కొన్ని నెలల క్రితం నిర్మాత ధనుష్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ వేడి ఇప్పుడిప్పుడే చల్లారుతున్న తరుణంలో మళ్లీ అగ్గి రాజేస్తూ.. 'చంద్రముఖి' సినిమా కాపీరైట్స్ పొందిన ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ డాక్యుమెంటరీపై మద్రాసు కోర్టును ఆశ్రయించింది. డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఉపయోగించారని, అందుకు పరిహారంగా 5కోట్ల రూపాయలు చెల్లించాలని ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని సోమవారం విచారించిన కోర్టు.. డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియోకీ, అలాగే నెట్‌ఫ్లిక్స్‌కీ రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# శివ విష్ణువుల ఏకాంశగా వీరమల్లు




పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన తొలి పాన్ ఇండియా ఫోక్లోర్ మూవీ 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయంలో వినిపిస్తున్న రూమర్లకు చెక్ పెడుతూ, చిత్ర బృందం ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ని మంగళవారం విడుదల చేసింది. ఈ చిత్ర కథ.. నిజజీవితంలోని ఏ ఒక్క వీరుడి కథ ఆధారంగా తెరకెక్కింది కాదని, సనాతన ధర్మాన్ని పరిరక్షించే ఓ వీరుడి ప్రయాణాన్ని తెలిపే కల్పిత కథ ఇదని ప్రకటనలో పేర్కొన్నారు. 'ఈ చిత్ర బాధ్యతలను దర్శకుడు జ్యోతికృష్ణ చేపట్టిన తర్వాత కథలోని స్ఫూర్తినీ, సారాన్నీ అలాగే ఉంచుతూ కథ తీరుతెన్నుల్ని మాత్రం పూర్తిగా మార్చేశారు. పురాణాల ప్రకారం హరిహర పుత్రుడిగా అయ్యప్పను ఎలాగైతే వర్ణిస్తారో అలాగే 'హరిహర వీరమల్లు' పాత్రను కూడా శివ విష్ణువుల ఏకాంశగా దర్శకుడు జ్యోతికృష్ణ మలిచారు. అందులో భాగంగానే విష్ణువాహనం అయిన గరుడపక్షిని సూచించే డేగను ఈ చిత్ర కథలో కీలకం చేశారు. అలాగే కథానాయకుడు వీరమల్లు చేతిలో శివుడ్ని సూచించే ఢమరుకం చేర్చారు. ధర్మసంస్థాపన కోసం అరుదెంచిన శివ విష్ణువుల అవతారంగా ఇందులో 'హరిహర వీరమల్లు' కనిపిస్తాడు.' అని ప్రకటనలో పేర్కొన్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీడియోల్, అనుపమ్‌ఖేర్, సత్యరాజ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాత: ఎ.దయాకర్‌రావు, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.



## సోషల్ మీడియాకు
# విరామం!

సోషల్‌మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉండే కథానాయికల్లో శృతిహాసన్ ఒకరు. తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా ఆమె అభిమానులతో ఎక్కువగా టచ్‌లో ఉంటుంది. తరచుగా చిట్‌చాట్‌లు నిర్వహిస్తూ కెరీర్‌తో పాటు ఎన్నో పర్సనల్ విషయాలను పంచుకుంటుంది. అయితే ఏమైందో ఏమో కానీ ఈ భామ కొద్ది రోజుల పాటు సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఇదే విషయాన్ని ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించింది. కొన్ని రోజుల పాటు సోషల్‌మీడియాకు పూర్తిదూరంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపింది. ఆర్టిస్ట్ శంతను హజారికాతో బ్రేకప్ చేసుకున్న తర్వాత శృతిహాసన్ సోషల్‌మీడియాకు కాస్త దూరంగా ఉంటున్నది. ప్రస్తుతం సినిమాలతో పాటు మ్యూజిక్ ఆల్బమ్స్ మేకింగ్‌పై దృష్టి పెడుతున్నది.

# అందుకే ట్యాగ్ తీసేయమన్నా!



విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో పాటు విడుదల చేసిన ప్రోమో రోమాంచిత యాక్షన్ ఘట్టాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాపై ఇప్పటికే పాజిటివ్ బజ్ నెలకొని ఉండటంతో విజయ్ అభిమానులు హిట్ పక్కా అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌ను మొదలు పెట్టారు విజయ్ దేవరకొండ. తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం తన పేరు ముందు ఎలాంటి ట్యాగ్ లేదని, 'లైగర్' సమయంలో 'ది విజయ్ దేవరకొండ' అనే ట్యాగ్ పెట్టుకోవడం వల్ల ఎన్నో విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. "లైగర్' ప్రమోషన్స్‌లో చిత్రబృందం నా పేరు ముందు 'ది' అనే పదాన్ని జోడించింది. అది చాలా కొత్తగా అనిపించడంతో ఓకే చేశా. ఆ తర్వాత దీనిపై చాలా విమర్శలొచ్చాయి. దాంతో ఆ ట్యాగ్‌ను తీసివేయాలని మా టీంను కోరాను. ఇప్పుడు ఎలాంటి ట్యాగ్ లేకుండా ఉన్న హీరోని నేనే కావొచ్చు. అయినా నాకు బిరుదులతో గుర్తుండిపోవాలని లేదు. ప్రేక్షకులు మంచి నటుడిగా గుర్తుంచుకుంటే చాలు' అని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146